**Singers:** Karunya **Music Director:** Mani Sharma

---

వయ్యారాల జాబిల్లి ఓణి కట్టి గుండెల్లోన చేరావే గంటే కొట్టి

ఆ నందూరి వారెంకి మళ్ళీ పుట్టి కవ్వింతల్లో ముంచావే కళ్ళే మీటి

నది వలె కదిలా నిలబడక కలలను వదిలా నిను వెతక

వయసే వరస మార్చినదే మనసే మధువు చిలికినదే..

అడుగే జతను అడిగినదే అలలై తపన తడిపినదే.. || వయ్యారాల జాబిల్లి ||

నీ పరిచయమే ఓ పరవశమై జగాలు మెరిసెనులే..

నా ఎద గుడిలో నీ అలికిడిని పదాలు పలుకవులే..

అణువణువూ చెలిమి కొరకు అడుగడుగు చెలికి గొడుగు

ఇదివరకు గుండె లయకు తెలియదులే ఇంత పరుగు

వయసే వరస మార్చినదే మనసే మధువు చిలికినదే || వయ్యారాల జాబిల్లి ||

నీ ప్రతి తలపు నాకొక గెలుపై శుభాలు తొణికెనులే..

నీ శృతి తెలిపే కోయిల పిలుపే తథాస్తు పలికెనులే..

గగనములా విరిసి మెరిసి పవనములా ముసిరి ముసిరి

నిను కలిసే క్షణము తలచి అలుపు అనే పదము మరచి

వయసే వరస మార్చినదే మనసే మధువు చిలికినదే

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy